# "కథ పడిందోచ్!"

చేతిలో పెం బక్కడ పెట్టి, కాళ్ళూ చేతులూ కడుక్కొని, గబగబా చిన్నాడి ఎక్సర్‌సైజు పుస్తకంలోనుంచి పది కాయితాలు ఫ్రరున చించి, పెన్నులోని పాత సిరా పారబోసి, క్రొత్తసిరా నింపి, కాగితాలకు పిన్ను గుచ్చి, పెళ్ళి వాలు కుర్చీలో కూర్చుని చకచకా రాసేస్తున్నాడు, ధర్మవర్మ—ఒక కథ . !

"పత్రికండీ బాబూ.. "

"...ఇక్కడ పడేసి వెళ్ళు . "

"డెయిలీ కూడా కావాలాండీ ?"

"వద్దులేవోయ్..."

"........ ..."

"ఆఁ, ఏయ్ కుర్రాడా...డెయిలీ కూడా ఒకటిచ్చి వెళ్లు.. "

"...డబ్బులండీ !"

"...రేపు రా !"

"..... .. .. .. "

పెన్ను బల్లమీద పెట్టి, సిగరెట్ ముట్టించి, పత్రికలో వున్న కథల హెడ్డింగులూ, బొమ్మలూ—అన్నీ ఒక్కసారి చూసేసి, సినీమా పేజీలు కూడా గబగబా తిరగేశాడు, పది నిమిషాల సేపు.

"సరే" అని దాన్ని క్రింద పడేశాడు.

దినపత్రిక తెరిచాడు—

"సూయజ్ సమస్య—ఫలానా నాయకుడు ఫలానా దేశపర్యటన—ఫలానాచోట జరిగిన వింతగాథ—ఫలానా సినిమా, ఫలానా ఫలానా కేంద్రాల్లో నేడే విడుదల—సంపాదకీయం—ఫలానా కంపెనీ వారి మకరధ్వజం—వేలం నోటీసు—కావలెను—గ్రంథ సమీక్ష—వార ఫలాలు, తారాబలం—..."

"ఓహో, ఇవ్వాళ్ళ ఆదివారంగా—సరే..."

"మీనం—"

"ఈ వారం మీకు చాల అనుకూలమైన కాలం. తలచినపనులు చాలవరకు నెరవేరుతాయి. ఉద్యోగ, వ్యాపార విషయాలలో అభివృద్ధి. ఇప్పటివరకూ మీకు శత్రువులుగా వున్నవారంతా మిత్రులౌతారు. ఈవారంలో మీకు అనారోగ్యం కలిగే సూచనలు కొద్దిగా కనిపిస్తున్నాయి. డబ్బు కిబ్బంది తగ్గే సూచనలు ఈ వారంలో జరిగే కొన్ని కార్యాలవల్ల కన్పిస్తున్నాయి. ఎన్నాళ్ళనుంచో మీరు అనుకుంటూవున్న ఒక కార్యం ఈ వారంలో తప్పక సిద్ధిస్తుంది. 26, 27, 28 తేదీలలో శుభకార్యాలు, ప్రయాణం, ఖర్చు; కొద్దిగా మనస్సు చీకాకు."

"ఓ ! బ్రహ్మాండంగా వుంది; ఇంకేం !

"ఊఁ, తరువాత..."

"క్రీడారంగం—వాతావరణ సూచనలు, ఫలానా కంపెనీ వారి క్రొసవర్డ్సు—హృద్రోగంవల్ల మరణం—వివాహం—"

"ఊఁ, సరే యేదో యేడవనీ . "

ఆఖరి దమ్ము గట్టిగా పీల్చి, సిగరెట్ అవతల పడేశాడు. రచయిత ధర్మవర్మ.

* * *

"ఏమండోయ్ !"

" .... ......"

"ఏమండీ !"

"..... ......"

"విన్పించుకోరేమండీ ?..."

".. ఆఁ, ఏమిటీ ?"

## పెండ్యాల సుభద్ర

"నా బొంద !...ఎన్నిసార్లు కేకేసినా వినిపించుకో రేమిటండీ.. ?"

"...సరే ! అసలు సంగతేమిటీ ?"

"ఏమి టేమిటి ?..... ఈ పూట తిండీ తిప్పలూ యేమీ అక్కర్లేదా యేమిటీ ?... అప్పుడే పన్నెండవుతోంది !"

"లేకేం గానీండీ..." అంటూ రాసిన పేజీలు ఒకసారి తిరగేసి చదువుకుంటూ (లోలోపల) తన కవితా చమత్కృతికి తానే మురిసిపోతున్నాడు, ధర్మవర్మ.

"...ఊఁ, ఇహ సరే ! అదేమిటో పూర్తి చేసుకుని వెళ్ళి పెట్టుకు తినండి, నాకిహ నిద్దరొస్తోందిగాని..."

"అబ్బెబ్బే ! దుర్గా ! వస్తున్నా..."

"ఐతే త్వరగా రండి మరి..."

"వస్తాలే...నువ్వొకసారిలా రా మరి..."

"ఎందుకూ ?"

"రా, చెప్తాను"..."ఇదుగో చూడు, నేను రాస్తున్న కథ యెల్లా వుందో !

"ఏమిటండీ అది ?"

"ఇదీ ఒక కథ ! అందులో ఒక రసవత్తర ఘట్టం చదివి వినిపిస్తా విను !...అచ్చంగా మన గొడవలాటిదే!"

* * *

"పారూ!...పారూ!"

".. ఏమిటండి, పారూ, పారూ అని ఒకటే గోల?"

"... . . "

"పారూ యేమిటి, పారూ?......అంచక్కని పేరుంటే, పార్వతీ అని పిలవలేరూ?"

"అబ్బ! అంత కోపమైతే ఎలా?..."

"లేకపోతే పారూ యేమిటి, తాగుబోతు దేవదాసల్లే?...పేరెట్టి పిలవలేరూ?"

"అబ్బబ్బ! పోనీలే, యేదో తెలియక అలా పిలిచాను.. బుద్ధొచ్చింది. ...ఇంకెప్పుడూ పిలవను సరేనా ?".. "ఆఁ, అది సరేగాని, టైమెంత?"

" ..ఎనిమిదింబావు."

"ఓ మై గాడ్! ఎనిమిదింబావే?...అయితే యిందాకట్నుంచి నన్నెందుకు లేపలేదు.? సరే పోన్లే, ఏది నా టూత్ బ్రష్, పేస్టు.."

"లేచి యేంలాభం . "

"అదేమిటి?...ఇంకా కాఫీకాలేదా.?"

"ఎల్లా అవుతుంది...? కాఫీపొడరు లేదని నిన్నట్నుంచీ నెత్తిన నోరెట్టుకుని మొత్తుకున్నా వినిపిస్తేగా, దొరగారికి.. ?"

"ఖూని చేసిపారేశావ్ పో! ఇప్పుడెలా...? కాఫీపొడ రెవరు తెస్తారు...?"

"మీరే...!"

"హయ్యో! కాఫీ తాగందే బైటికిపోతూ అలవాటులేదే, మనకి?"

"ఊఁ, వుండదు.. ! నేను చెప్పే మాటంటే మీ కసలు లెక్కలేదు...చెప్పే మాట ఈ చెవితో వినకుండానే ఆ చెవితో వదిలేస్తారయ్యో! ఎప్పుడూ మీ భక్తుల గొడవ, శిష్యుల గొడవ తప్పితే మరొక గొడవేమీ లేదుగదా...!"

"హే రామచంద్రా...! ఏం సాధించి చట్టు బండలు పెడుతోందిరా నాయనా... ఓ మహాతల్లీ! నీకు వెయ్యిదణ్ణాలు పెడ్తాను గాని, ఇహ ఆపు.. ఇవ్వాల్టికి ఆపు... ఇవ్వాళ్ళే నీకొక షిఫాన్ చీర, ఒక సవాసేరు మల్లెపూలు యిప్పించుకుంటాను; ఒక జత వంకీ (ఝునక్ ఝునక్ పాయల్ బాజే) గాజులూ, మరి యింకా దేముడు చల్లగ మేలుచేస్తే.. సినిమాకీ..."

"ఊఁ, నాకేమీ అక్కర్లేదు..."

"ఆల్ రైట్! అక్కర్లేకపోతే మరీ మంచిదిగాని, మన నౌఖర్లంతా యేరీ... మన నందిగాడేడీ...?...ఒరేయ్! నందీ! నందీ! . "

"ఆఁ, నండీ, కుండీను...వాడిక్కడెక్క

తుంటా డు? ఏ కాఫీ శాగటానికో, సిగరెట్టు కాలె య్యటానికో పోయుంటాడు..."

"ఆఁ అప్పుడే? ఇంకా యీ వెధవ—ఈ శంకరుడు—ఇంకా మొహామే కడగలేదు, వాడప్పుడే కాఫీకోసం పోయా డా...? పోనీ కాఫీ పొడరు లేదని తెలిసిందానివి వాడిచేతనైనా తెప్పించకపోయావా?"

"ఆ!"... "వాడిచేతికి డబ్బులిస్తే ఇహా రువమే మీ సంసారం చెయ్యక్క ర్లేదు టండీ ...? సహానికి సహం వాడి కమీషన్, వాడు చెప్పేవన్నీ దొంగ లెక్కలే...! అయినా డబ్బు లెక్కడున్నయ్?"

"ఏమిటీ! దొంగ లెక్కలు చెప్తున్నాడా? కమిషన్ కొడుతున్నాడా...? ఏం చేస్తు న్నాడీ డబ్బులన్నీ?"

"ఏం చేస్తాడు; ఎన్ని డబ్బులైనా వాడి 'చార్ మినార్' సిగరెట్లకే చాలవు..."

"వాట్?...రానీ వాడిపని చెపుతాను, వెధవని..."

"అన్నీ చెప్పారులేగాని, ఇప్పుడు కాఫీ కూ కేమిటి, చెప్పండి."

"కాఫీ!...ఓ! కాఫీ...అవును, కాఫీ కూ-కే-మి-టి-?"..."ఆఁ, మన గణపతిని పంపిద్దూ!"

"అయ్యో! రామ!......వా డేనాడో పలాయనించాడండీ!"

"ఎక్కడికి?"

"సంచారానికి."

"ఇప్పు డేంసంచారం, పొద్దున్నే?"

"వాడి కివ్వాళ్ళ పది టెంకాయలా, శతమో అర్ధశతమో ఉండ్రాళ్లా పెడతా నన్నారట యెవరో?"

"ఎందుకూ?"

"వాళ్లబ్బాయికి అక్షరాభ్యాసం చేయించి బళ్లో వేయిస్తున్నారట."

"......................."

*    *    *

"చాలు, చాలు! ఇహా ఆపండి, రామా యణం."

"ఏం? నేను రాసింది బాగోలా?"

"ఉంది, ఉంది!"

"ఎల్లా?"

"అఘోరించినట్టు."

"హూఁ, అన్నావ్...? నాకు తెలుసు నువ్వంటావని...... అయినా నీతో నాకు లెక్కేమిటి?... నువ్వు నోటికొచ్చినట్లల్లా పేలంగానే సరా...?"

"ఊఁ, చాలుగాని, ఇకనైనా లేవండి, భోజనానికి!"

"అబ్బ! వుండవే! రోజూ చేసే భోజ నాని కేమిటీ గొడవ...? ఈ కథ పత్రికవాళ్లు వేసుకున్నారంటే ఐదో, పదో రకాలమని రాలతాయి చేతిలో... పైగా మనపేరు దశ

(51-వ పేజీ చూడండి)



# ★ కథపడిందేవ్ ★

(౫-వ పేజీ తరువాయి)

తెలా మార్మోగుతుంది."

"ఆఁ, వెూగాలి!"

"ఏమిటి.. ? పిసా ?"

ఆఁహూఁ!"

"మరి ?"

"అసలు వాళ్లు వేసుకోవద్దూ ?"

"వేసుకో కేంచేస్తారు.. ? మీ అన్న రాసిన కొత్తకథలన్నీ వేస్తున్నారు; నా కథ వేసుకోరూ ?"—"పైగా ఈ వారంలో కొయ్యిపెట్టిన పని దిగ్విజయంగా సాగుతుంది అని ఈ రోజు పేపర్లో వారఫలాల్లో అక్కరాలా రాసివుంది .."


"ఎందుకలా చెప్పలేరు! మా అన్నయ్యకున్న పేరు ప్రతిష్టలూ, తెలివితేటలూ మీకున్నట్లు, మహో...!"

"ఏం, లేక ?"

"మా అన్నయ్య రాసినన్ని కథలు మీరు రాశారా ?. అంతపేబ్బు మీరు సంపాదించారా ?"

"సరే! నీతో యిప్పుడెవరు వాదులాడతారుగాని, నువ్వెళ్లి పడిందు..! ఈ కాస్తా పూర్తిచేసొస్తాను"

* * *




ఆంధ్రస్టేటుకు హోల్ ఏజంట్లు విజయ ఏజన్సీస్, పి. బి. నెం. 109, విజయవాడ-1.

"దూరా! దీనికేం పేరు పెడదామంటావ్ ?"

"ఏదో ఒకటి పెడుదురూ, గొడవ!"

"అబ్బ! నువ్వుకూడా అల్లా అంటే యెల్లా ? ఏదో నీకుతోచిన మంచి పేరొకటి చెప్పు."

"నన్ను చెప్పమంటే నేనేం చెప్పనండీ! నీకొద్దైనా రాశావా, యేడ్చావా ?"

"మరి నేనూ అంతేగా!"

"అయితే తెలిసినవాళ్ళ నెవరినైనా అడగండి"

"ఎవరున్నారు, మనకు తెలిసిన రచయితగాడు?"

"—పోనీ, మా అన్నయ్య నడగండి."

"ఇక్కడ లేడుగా!"

"మాపూరు పంపించండి!"

"ఇప్పుడు మీ అన్నయ్యకు పంపటానికోక బేడ, అక్కణ్ణుంచి వచ్చింతర్వాత మళ్ళీ పత్రిక్కి పంపటానికోక బేడ—మొత్తం పావలా ఖర్చా?"

"ఖర్చు లేకుండా పనులెల్లా సాగుతాయి. చెప్పెల్లావస్తుంది.. ?"

"సరే! హెడ్డింగ్ ఖాళీగా వుంచి, 'రచన' అని నా పేరుమాత్రం రాసి పంపిస్తాను..."

"...ఏమని రాస్తారూ?"

'ధర్మ వర్మ' అని.

"ఎబ్బే! ఆ పేరేం బాగుంటుంది? ఏదైనా మంచి పేరు—మా అన్నయ్య పెట్టుకున్న కలం పేరులాంటిది మీరుకూడా ఏదైనా పెట్టుకోండీ! పేరు బాగావస్తుందీ!"

"ఏం పేరెట్టుకోనూ?...ధర్మవర్మ అబాగా లేదు...'వర్మశ్రీ' అంటే..."

"ఊఁహూఁ!"

"ఊఁ, పోనీ "ధర్మశ్రీ" అంటే..."

"ఛీ! అసలు బాగుల్లా...అది అసలొక రచయిత పేరల్లేనే లేందే?"

"పోనీ, నా పేర్రుకూడా మీ అన్నయ్యనే పెట్టమంటాను..."

"అది మరీమంచిది!"

"అక్కడినుంచే దీన్ని పత్రికకి పంపించమంటే యింకా బాగుంటుంది!...లేవ కలిసొస్తుంది.. ఏమంటావ్?"

"..........."

* * *

"ఏమేవ్!...పడింది!"

"ఏమిటది?"

"అదే, మనకథ."

"ఏదీ?"

"ఇదిగో చూడు, ఈ పత్రికలో..."

"ఏం పేరెట్టాడు, మా అన్నయ్య ?"

"ఏదో పెట్టాడులే, 'అర్ధనారీశ్వరం' అని."

"అలా నిల్లుకొరికావేంటి...? మరి మీ

# శ్రీ కాళహస్తిక్షేత్రం

(30-వ పేజీ తరువాయి)

సిద్ధి వినాయకుడు, కుమారస్వామి వారివారి ఆలయాల్లో దివ్యమంగళ విగ్రహాలై కనిపిస్తారు. ఇక గర్భగుడిలోని శ్రీకాళహస్తీశ్వర లింగం మహనీయత చెప్పనక్కరలేదు. ఆపవిత్ర లింగాన్ని అర్చకులు కూడా తాకకుండా అభిషేకాదులు నిర్వర్తిస్తూ ఉంటారు.

మనదేశంలో ఎక్కడా బ్రహ్మదేవునికి ఆలయాలు లేవు. కాని ఇది కైలాసమే కాబట్టి, పరమశివుని సేవించడానికి బ్రహ్మకూడా ఇక్కడ వేంచేసి ఉన్నట్లు చెబుతారు. అందుచేతనే మణికంఠేశ్వరాలయానికి దగ్గరలో బ్రహ్మాలయమొకటి ఉన్నది.

ఈ దివ్యక్షేత్రానికి సమీపంలో భారద్వాజతీర్థం, మార్కండేయతీర్థం, హరహరతీర్థం, భైరవునికోన, వేయిలింగాలకోన మొదలైన అనేక పావన తీర్థాలు, ఎన్నెన్నో శివ ప్రతిమలూ ఉన్నాయి.

కాళహస్తి పట్టణాన్ని ఆనుకుని ప్రవహించే స్వర్ణముఖీనది స్వర్లోక వాహిని ఛాయయేనని చెప్పవచ్చు. ఎందుకంటే పూర్వం అగస్త్యమహర్షి ఈ పుణ్యక్షేత్రం దర్శించవచ్చే వందలాది భక్తజనాలకు స్నానాద్యనుష్ఠానాలను అనువైన పుణ్యనది లేనందుకు చింతించి గంగాదేవిని గూర్చి దీర్ఘతపస్సు ఆచరించాడట. అప్పుడు కరుణాతరంగాంతరంగ గంగ ప్రత్యక్షమై, తనలో ఒక భాగాన్ని అక్కడ విడిచిందనీ, అదే స్వర్ణముఖీనదియై ప్రవహించిందనీ పెద్దలు చెబుతారు. గంగానదివలెనే స్వర్ణముఖి కూడా పాప నిర్వాపకమైన పుణ్యనది అనడంలో సంశయంలేదు.

ఇలాగ ఎన్నో మహత్తర విశేషాలతో విలసిల్లుతున్న శ్రీ కాళహస్తి అతి పవిత్రమూ, భక్తజన పరమమిత్రమూ, దురితల తాల విత్రమూ, [illegible] సూత్రమూ అయిన మహాక్షేత్రముగా విలసిల్లుతున్నది.

★

# శివరాత్రి మాహాత్మ్యం

(26-వ పేజీ తరువాయి)

కళ్ళారా ఒకసారి చూచి మళ్లీ తిరిగి వచ్చేస్తాననీ అంతవరకు ఓపికపట్టవలసిందనీ బతిమాలింది. బోయవాడు దానిమీద జాలితలిచి పిల్లల్ని చూచిరావడానికనుమతించాడు.

ఆడజింక మొగజింకనీ పిల్లల్ని చూచి వాటితో బోయవానికీ తనకీ జరిగిన సంభాషణ అంతా చెప్పింది. అవి ఆడజింకనలాగ విడిచిపెట్టడానికంగీకరించలేదు. తాము కూడా బోయవాని బాణాలకు ఆహుతి అయిపోతామని బయలుదేరాయి. ఆడ జింక ఎంతగా వద్దని చెప్పినా వినిపించుకోలేదు.

ఆడజింకనీ, మగజింకనీ పిల్లల్నీ చూసేసరికి బోయవాడి మనసు బాగా కరిగిపోయింది. ఆనాటినించీ అతడు తన వృత్తి విడిచిపెట్టి వేస్తానని ప్రతిజ్ఞచేసి విల్లమ్ములు దూరంగా విసిరివేశాడు. ఆ నోరులేని జంతువుల సత్యనిష్ఠకెంతో ఆశ్చర్యపోయాడు. తరవాత ఆడజింక తన పూర్వజన్మ వృత్తాంతం అంతా బోయవానికి తెలియజేసింది:

"పూర్వ జన్మలో నేను రంభను. హిరణ్యాక్షుడనే దానవుణ్ణి ప్రేమించి, శివుని కొలువు విస్మరించాను. శివుడు కోపగించి నన్ను నా భర్తను జింకలై పుట్టవలసిందని శపించాడు. మా కిద్దరికీ ఒక వ్యాఘుని సందర్శనంతో శాపవిముక్తి కాగలదని ఆదేశించాడు."

అంతలో ఆకాశంలో పుష్పవర్షం ప్రారంభమైనది. ఒక దివ్య విమానం వచ్చి జింకలను పిల్లల్ని బోయవాణ్ణీ కైలాసానికి తీసుకుపోయింది.

## శ్రీనాథుని శివరాత్రి మాహాత్మ్యము,

శ్రీనాథుని శివరాత్రి మాహాత్మ్యంలో శివరాత్రి మాహాత్మ్యం వర్ణించే కథ ఇంకొకటి కనిపిస్తోంది.

ఒక మంత్రికెంత కాలానికీ సంతానం కలగలేదు. తపస్సు చెయ్యగా చెయ్యగా కొంతకాలానికి సుకుమారుడనే కుమారుడు జన్మించాడు.

కాని అతడు కొంచెం పెరిగి పెద్దవాడైనప్పటినించీ చెయ్యని చెడ్డపని అంటూ లేదు. మద్యం తాగేవాడు. మాంసం తినేవాడు. నానా అభాంద్రపు పనులు చేసేవాడు. చివరికి ఆదేశంరాజు అతన్ని దేశంలోనించి వెళ్ళగొట్టించివేశాడు.

అప్పటినించీ అతని ఆ [illegible] మరింత మితిమీరి పోయాయి. అడవిలోకి వెళ్ళి ఒక మాలపిల్లను పెళ్ళిచేసుకున్నాడు. ఆమె కిద్దరు ముగ్గురు పిల్లలుకూడా పుట్టారు. తరవాత తరవాత అతడింకా ఎన్నెన్నో మహాపాతకాలు చేశాడు.

చిట్ట చివరికతనికి వయస్సు బాగామళ్ళిపోయింది. బాగా పెద్దవాడైపోయాడు.

కొంతకాలానికి మరణం ఆసన్నమయింది. కాని అదే సమయంలో శివరాత్రి వచ్చింది. చివరికతడు, శివస్తోత్రాలువింటూ ప్రాణత్యాగం చేశాడు.

ఆ పుణ్యంవల్ల ఎన్ని ఘోరకృత్యాలు చేసినా అతనికి కైలాసప్రాప్తి కలిగింది.

ఇంకా కాళహస్తీశ్వర మాహాత్మ్యంలో ఇలాంటివే మరికొన్ని కథలు కనిపిస్తాయి. ఒక సాలిపురుగు, పాము, ఏనుగు, తిన్నడనే బోయవాడు శివపూజచేసి కైలాసం చేరుకోవడమే కాళహస్తీర మాహాత్మ్యంలో ప్రధానకథ.

## ఐశ్వర్యప్రదం


శివపూజచేస్తే కోకొల్లలుగా భోగభాగ్యాలు కలుగుతాయని మన ప్రాచీనులంటారు.

కొంచెం కలవారిని చూచి పూర్వజన్మంలో శివుని శిరస్సుపై దళం వేసి పుట్టారని అంటారు. మహా పాపాలు భస్మీపటలం చెయ్యడంలో కూడా మహేశ్వరుడే శత్రుఘ్నుంగా పరిగణింపదగిన దైవతమని మన వారి నమ్మిక.

శివరాత్రినాడు శివనామోచ్చారణంలో మహాపాతకాలే కాక చలికూడా మంచు విడినట్లు విడిపోతుందని మన సంప్రదాయవేత్తలంటారు.

మహాశివరాత్రి మన ఆంధ్రప్రదేశానికంతటికీ మంగళప్రదం కాగలదని ఆశిస్తున్నాము.

★



వేశంపెట్టాడు?"

"మాసుకో, ఆపక్కనే రాసివుందిగా."

"ఏదీ?...ఊఁ(హుఁ...“వ ధ వ శ్రీ”...అహ్హహ్హా..."

"బాగుందా?...ఎందుకల్లా నవ్వేడుస్తావ్?"

"మీరలా ఉడికిపోతారేం...? మా అన్నయ్య సరిగా మీ పేరే పెట్టాడు...?"

"అది నా పేరా?"

"కాదా?...మీ పేరు ‘ధర్మవర్మ’...మరి మీ యింటిపేరు ‘వెలగలేటి’వారు...ఈ మొత్తంపేరు పాడి అక్షరాల్లో పెట్టి, చివర ‘శ్రీ’ చేర్చాడు...! తప్పేముంది?"

"ఓరి-యూఁస్ లెస్ ఫెలో!"

★